# ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు అల్ ది బెస్ట్..!

**విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి..!**

**మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఇటికాల అంబేద్కర్**

వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 27 మేడిపల్లి : ఇంటర్మీడియట్ పరీక్షలు పిబ్రవరి 28 మార్చి 19 వరకు జరగనున్న నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు, అల్ ద బెస్ట్ తెలుపుతు జిల్లా వ్యాప్తంగా పరీక్షలు రాస్తున్న విద్యార్థిని,విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకొని విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్నీ విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.

ట్రాన్స్ పోర్ట్,త్రాగునీరు వైద్య సిబ్బందిని ప్రతి సెంటర్ దగ్గర ఏర్పాటు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఫీజు కట్టలేని విద్యార్థులకు హాజరు శాతం లేదని, బకాయిల పేరుతో డబ్బుల కోసం ఇబ్బందులు పెట్టి వసూలు చేసే అధికారం ఎవరికీ లేదని సదరు విద్యార్థులు ఫీజు బకాయిలు చెల్లించకున్నా కూడా వారి వారి హాల్ టికెట్స్ డౌన్ లోడ్ చేసుకోనే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆన్ లైన్ లో హాల్ టికెట్స్ విద్యార్థులకు అందుబాటులో ఉంచినట్లు,వీటిపై ప్రిన్సిపాల్ సంతకం కూడా ఉండాల్సిన అవసరం లేదని, ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వీటిని డౌన్‌లోడ్ చేసుకోని పరీక్షలకు హజరవ్వాలని ఇంటర్ బోర్డ్ వారు ఇచ్చిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఇతరత్రా వివరాలు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, సెక్రటరీ వారు విడుదల చేసిన ఆర్డర్ కాపీని చూసి ఇంటర్మీడియెట్ అధికారులను సంప్రదించాలని.హాల్ టికెట్స్ ఇవ్వడం లేదని ఇంటర్మీడియట్ విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆందోళన తొందరపాటు చర్యలకు పాల్పడవద్దని కోరారు. బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ లీగల్ సెల్ 9866391076 నెంబర్ ను సంప్రదింగలరు అని అన్నారు. ఇంకే విధమైన ఇబ్బందులు ఉన్న మమ్మల్ని సంప్రదించండి అని విద్యార్థులకు తల్లితండ్రులకు సూచించారు.

## పరిష్కార దిశగా మేయర్‌కు వినతి పత్రం అందజేత..!

**కార్పొరేటర్ సుభాష్ నాయక్ ఆధ్వర్యంలో కాలనీల అధ్యక్షుల వినతిపత్రం..!**

**పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా మేయర్ జక్క.!**

వాయిస్ టుడే న్యూస్ ఫిబ్రవరి 27 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ కాకతీయ నగర్ మరియు ధరణి కాలానీలలో నెలకొన్న భూగర్భ డ్రైనేజి, సీసీ రోడ్డు సమస్యలను త్వరగా పరిష్కరించాలని కార్పొరేటర్ కే.సుభాష్ నాయక్ ఆధ్వర్యంలో కాకతీయ కాలనీ అధ్యక్షులు భాగ్య లక్ష్మి,ధరణి కాలనీ అధ్యక్షులు ప్రకాష్ లతో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.

అనంతరం మేయర్ మాట్లాడుతూ....నగర ప్రజలకు మౌళిక సదుపాయల కల్పనే లక్ష్యంగా భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సిసి రోడ్డు, భూగర్భ డ్రైనేజి మరియు ఇతర నిర్మాణ పనులు ప్రణాళిక బద్ధంగా చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏంపల్ల ఆనంత రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,కాకతీయ నగర్ జనరల్ సెక్రటరీ యాదగిరి,ధరణి కాలనీ జనరల్ సెక్రటరీ తండా శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాసు నాయక్, సందీప్, బద్రునాయక్, వేణు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓ, ఎంఈఓలు,, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లతో నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో మాట్లాడిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి బ్యూరొ ఫిబ్రవరి27 (వాయిస్ టుడె) రాబోయే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా డేటా బేస్ రూపొందించుటకు ఉపాధ్యాయులు ఎపిక్ నెంబర్లను అందించవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. మంగళవారం డీఈఓ, ఎంఈఓలు,, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లతో నిర్వహించిన జూమ్ మీటింగ్ లో మాట్లాడుతూ ఓటరు ఐ డి ఎపిక్ నెంబర్ ఇవ్వడంవల్ల ఎన్ని బ్యాలెట్ పేపర్లు ముద్రించాలో లెక్కించడంతో పాటు పోస్టల్ బ్యాలెట్ పేపర్ లను పంపుటకు వీలుంటుందని అన్నారు. పాఠశాలలో ముందస్తు అనుమతి లేకుండా ఉపాధ్యాయులు గైర్ హాజరవుతున్నారని తమ దృష్టికి వచ్చిందని, ఇక నుండి పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేయుటకు మండల వారీగా సీనియర్ అధికారులను నియమిస్తున్నామని అన్నారు. సెలవులు అవసరమైతే ముందస్తు అనుమతి తీసుకొని వెళ్లాలని, సీనియర్ అధికారుల ఆకస్మిక తనిఖీలో ఉపాధ్యాయులు గైర్ హాజరు ఉన్నట్లు గుర్తిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్చి 18 నుండి జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని, సజావుగా, సాఫీగా జరిగేలా చూడాలన్నారు. ఇందుకు నియమించిన చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లు పరీక్షల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ జూమ్ సమావేశంలో డీఈఓ రాజు, ఎంఈఓ లు, కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోయినపల్లిలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికై రాష్ట్ర స్థాయిలో ఎంపిక పరీక్షలు

కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 27 వాయిస్ టుడె) వచ్చే విద్యా సంవత్సరం (2024-25) లో బోయినపల్లి లోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికై జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక పరీక్షలు నిర్వహింపబడుతున్నాయని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. 9 నుండి 11 సంవత్సరాల్లో లోపు వయస్సు కలిగిన విద్యార్థిని, విద్యార్థులు అర్హులని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో మార్చి 6 న ఇందిరా గాంధీ స్టేడియం నందు ఎంపిక పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇక్కడ ఎంపికైన వారు మార్చి 21 న హైదరాబాద్ లోని హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ లో నిర్వహించే ఎంపిక పరీక్షలకు హాజరు కావలసి ఉంటుందని అన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక కొరకు విద్యార్థుల ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లైయింగ్ జంప్ స్టాండింగ్ బ్రాడ్ జంప్, మెడిసిన్ బాల్ ఫుట్, షటిల్ రన్ , ఫ్లక్సిబిలిటీ టెస్ట్, వర్టికల్ జంప్, 800 మీటర్ల పరుగు పందెం, వయస్సు నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని,విద్యార్థులు మార్చి 6 న జిల్లా స్థాయిలో జరిగే ఎంపిక పరీక్షకు వయస్సు, స్టడీ సర్టిఫికెట్, జనన ధ్రువీకరణ, 4 వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ, రెండు పాస్ పోర్టు సైజు ఫోటోలతో హాజరు కావాలని, వివరాలకు కలెక్టరేట్ లోని జిల్లా గిరిజన సంక్షేమాధికారిని సంప్రదించవలసినదిగా శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలుపరీక్షలు.. పరీక్షలకు గంట ముందు విద్యార్థులు హాజరు కావాలి

**ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోము**

**ఇంటర్ నోడల్ అధికారి సలాం ఖాన్..**

కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 27 (వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 24 - 25 సంవత్సరానికి గాని నేటినుండి ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారి సలాం ఖాన్ మంగళవారం వాయిస్ టుడే ప్రతినిధికి తెలిపారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు ప్రత్యేక వసతులు కల్పించామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 37 సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. జిరాక్స్ సెంటర్లు మూసి ఉంటాయని తెలిపారు.?

## నిబద్ధత, నిజాయితీగా పనిచేసే నాయకుడు మోదీ: మహేంద్ర నాథ్ పాండే

ఖమ్మం: దేశాభివృద్ధి కోసం మూడోసారి ప్రధానిగా నరేంద్రమోదీని గెలిపించాలని కేంద్ర మంత్రి మహేంద్ర నాథ్ పాండే కోరారు. మంగళవారం నాడు జిల్లాలోని కూసుమంచిలో బీజేపీ విజయ సంకల్ప యాత్ర సభ జరిగింది. ఈ సభలో మహేంద్ర నాథ్ పాండే పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాల్లో ఈ యాత్ర నడుస్తోందని చెప్పారు. అయోధ్య రామాలయం నిర్మాణానికి ఆనాడు ప్రజలు ఉద్యమం చేశారని అన్నారు. అయోధ్యలో రామ మందిరం నిర్మించాలన్నది ప్రజల ఆకాంక్ష అని చెప్పారు. అయోధ్య రామమందిర నిర్మాణంలో తన ప్రయత్నం విజయవంతం కావాలని మోదీ తొమ్మిది ప్రాంతాల్లో పూజలు చేసి ఆలయ నిర్మాణం పూర్తి చేశారని అన్నారు. కొత్తగా నిర్మించే పార్లమెంట్ భవనంలో మహిళలకు ప్రాధాన్యం కావాలని మోదీ 33 శాతం రిజర్వేషన్లు కల్పించారని వివరించారు. మిగతా పార్టీలు ఈరోజు కుటుంబ పాలన కోరుకుంటే నరేంద్ర మోదీ ప్రజలకు సేవకుడిగా ఉన్నారని తెలిపారు. నిధులు, నీళ్లు, నియామకాల కోసం ఉద్యమాలు చేస్తే కేసీఆర్ కుటుంబం 10 సంవత్సరాలు పరిపాలన చేసిందని అన్నారు. భద్రాచలం, మధిర రైల్వే స్టేషన్ కోసం కేంద్రం నిధులు ఇచ్చిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బీజేపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ఎన్నికల్లో తమ పార్టీకి 309 సీట్ల నుంచి 370 సీట్లకు పెరిగే విధంగా చూడాలని కోరారు. మోదీ సముద్ర గర్భంలో మునిగి శ్రీ కృష్ణ భగవానుడుకి పూజలు చేశారని అన్నారు.

# మెదక్‌లో బిజెపి విజయసంకల్ప యాత్ర

**హాజరైన బిజెపి నాయకులు**

మెదక్ వాయిస్ టుడే ప్రతినిధి :- మెదక్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నిర్వహించిన విజయ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ మంత్రివర్యులు ఈటెల రాజేందర్ పాల్గొనడం జరిగింది.....ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ , రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ్మ ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజశేఖర్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కర్ణం పరిణిత , మెదక్ పార్లమెంట్ ప్రబారి బసవ లక్ష్మీ నరసయ్య , జెడ్పిటిసి పంజా విజయ్ , మెదక్ పార్లమెంట్ కో కన్వీనర్ సంగమేశ్వర్ ,మెదక్ పార్లమెంట్ కో కన్వీనర్ సంతోష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ , అసెంబ్లీ కన్వీనర్ మధు జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ , మండల అధ్యక్షులు, వివిధ మోర్చాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## దళిత కౌన్సిలర్ నూ వేధిస్తున్నారని కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం సమంజసమా

**నిజానిర్ఘయాలు తెలుసుకొని మాట్లాడాలి**

**అవినీతిపై చర్చించేందుకు ఎర్రోళ్ల శ్రీనివాస్ రావాలి**

**తూప్రాన్ మున్సిపాలిటీ కౌన్సిలర్ల డిమాండ్**

మెదక్ తూప్రాన్ (వాయిస్ టుడే ప్రతినిధి) : అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్, ఆయనకు మద్దతు తెలుపుతున్న కౌన్సిలర్లకు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ బాసటగా నిలవడం విస్మయాన్ని కలిగిస్తుందని తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, శ్రీశైలం గౌడ్, మామిళ్ళ కృష్ణ, నారాయణ గుప్తా, జమాల్పూర్ నర్సోజి, రవీందర్ రెడ్డి, భగవాన్ రెడ్డి, రవీందర్ గుప్తా మీడియాతో మాట్లాడుతూ ఆరోపించారు. రెండో వార్డు కౌన్సిలర్ మామిడి వెంకటేష్ స్వచ్ఛందంగా తమ వద్దకు వచ్చి చైర్మన్ రవీందర్ గౌడ్ అరాచకాలకు విసుగు చెంది అవిశ్వాసానికి మొగ్గు చూపారని తెలిపారు. కలెక్టర్ కు సమర్పించిన అవిశ్వాస పత్రంలో సంతకం చేసి తానే ముందు నడిచాడని పేర్కొన్నారు. దళిత కౌన్సిలర్ కుటుంబాన్ని వేధిస్తున్నారని ఎర్రోళ్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని వైస్ చైర్మన్ తో పాటు మిగతా కౌన్సిలర్లు ప్రశ్నించారు. దమ్ముంటే చైర్మన్ అవినీతి అక్రమాలపై చర్చించేందుకు ఎర్రోళ్ల శ్రీనివాస్ తూప్రాన్ రావాలని వారు సవాల్ విసిరారు. గతంలో చైర్మన్ రవీందర్ గౌడ్ అక్రమాలపై మాజీ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లే విషయాన్ని వారు గుర్తు చేశారు. అక్రమార్కుడికి పార్టీ అండదండగా నిలవడంతో తామంతా న్యాయం జరిగే వైపు వెళ్లినట్లు పేర్కొన్నారు. నిన్న నిర్వహించిన మీడియా సమావేశానికి స్థానిక బిఆర్ఎస్ నేతలు దూరంగా ఉండడం చైర్మన్ అధర్మ పాలనకు చక్కటి నిదర్శనం అన్నారు. తూప్రాన్ మున్సిపల్ ప్రజల శ్రేయస్సు కోసమే అవినీతి చైర్మన్ గద్దె దించేందుకు అవిశ్వాసం పెట్టాల్సి వచ్చిందని వారు పేర్కొన్నారు. అక్రమార్కులకు అండగా నిలుస్తున్న బిఆర్ఎస్ పార్టీ భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. చైర్మన్ అనాలోచిత వైఖరి మూలంగా గత అసెంబ్లీ ఎన్నికలలో తూప్రాన్ మున్సిపాలిటీలో 6000 మెజార్టీ తగ్గిందనే విషయాన్ని గుర్తు చేశారు. తూప్రాన్ మున్సిపాలిటీలో కులమత బేధం లేకుండా అన్నదమ్ముల కలిసిమెలిసి ఉంటామనే విషయాన్ని ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలుసుకుంటే మంచిదన్నారు. ఈ మీడియా సమావేశంలో వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు , ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## గంజాయి మత్తులో పత్రికా విలేఖరి పై దాడి

**తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**

తిరుమలాయపాలెం, వాయిస్ టుడే, ఫిబ్రవరి 27: విధి నిర్వహణలో ఉన్న పత్రికా విలేకరిపై గంజాయి మత్తులో దాడి చేసిన సంఘటన తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా కలకలం రేపింది. తిరుమలాయపాలెం మండలంలో పత్రికా విలేకరుగా విధులు నిర్వహిస్తున్న కామల్ల వీరయ్య మంగళవారం పిండి ప్రోలు శివారులో ఉన్నటువంటి గణేష్ రెస్టారెంట్లో భోజనం చేస్తున్న అతనిపై పిండిప్రోలు గ్రామానికి చెందిన రావింద్ల అశోక్ గంజాయి మత్తులో పత్రికా విలేకర్ కామల్ల వీరయ్యతో ఘర్షణకు దిగి ఈ పత్రిక విలేకరులే పత్రికలలో గంజాయి గురించి వార్త కథనాలు రాస్తూ మమ్ములను పోలీసులకు పట్టిస్తున్నారని బూతులు తిడుతూ.. పక్కనే టేబుల్ పై ఉన్న స్టీల్ వాటర్ జగ్గుతో పత్రికా విలేకర్ ముఖం పై బలంగా కొట్టి రక్తం వచ్చేలా గాయపరిచాడు. వెంటనే పత్రిక విలేఖరి కామాల్ల వీరయ్య తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో రావింద్ల అశోక్ పై ఫిర్యాదు చేశాడు.

**దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి..**

**- టీయూడబ్ల్యూజే ఐ జే యు జిల్లా నాయకులు పప్పుల శ్రీనివాసరావు.**

విలేకరిపై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలి. విధి నిర్వహణలో ఉన్న పత్రిక విలేకరి కామల్ల వీరయ్య పై గంజాయి మత్తులో దాడి చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేయాలని టీయూడబ్ల్యూజే ఐ జే యు జిల్లా నాయకులు పప్పుల శ్రీనివాసరావు,బోడపట్ల సతీష్,మేకల నాగరాజు డిమాండ్ చేశారు.

## మేడారంలో తిరుగువారం పండగ నేడు

ములుగు జిల్లా: సమ్మక్క-సారలమ్మ పూజారులు బుధవారం తిరుగువారం పండుగను ఘనంగా నిర్వహించనున్నారు. దీంతో మేడారం మహాజాతర ఘట్టం పూర్తిగా ముగిసినట్లు పూజారులు ప్రకటిస్తారు. ఆదివాసి పూజారులు పూజా మందిరాలను శుద్ధిచేసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పూజా మందిరాలకు తాళాలు వేస్తారు. కాగా తిరుగువారం సందర్భంగా మేడారంలో భక్తుల రద్దీ నెలకొంది. కాగా ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం జాతర నాలుగు రోజుల పాటు కన్నుల పండువగా సాగి అత్యంత వైభవంగా ముగిసింది. జాతరలో కీలక ఘట్టమైన సమ్మక్క వన ప్రవేశంతో జాతర శనివారం పరిసమాప్తమైంది. మేడారం గద్దెపై నుంచి చిలకలగుట్టకు సమ్మక్క చేరుకుంది. కన్నెపల్లికి సారలమ్మ, పూనుగొండ్లకు పగిడిద్దరాజు, కొండాయికి గోవిందరాజు పయనమయ్యారు. వన దేవతలు గద్దెలు విడిచే సమయంలో మేడారంలో వర్షం కురవడం విశేషం. వర్షాన్ని శుభ సూచకంగా భావించిన భక్తులు జయజయ ధ్వానాలు చేస్తూ అమ్మలకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ జాతరకు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ ఇంఛార్జీలుగా బాధ్యతలు నిర్వర్తించారు.

మేడారం జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, జార?ండ్ వంటి రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దాదాపు కోటిన్నరకు పైగా భక్తులు మొక్కులు చెల్లించుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, పలువురు మంత్రులు, మాజీమంత్రులు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నేతలు మేడారం జాతరకు హాజరయ్యారు. అమ్మలకు మొక్కులు చెల్లించుకున్నారు.